ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 03-07-2025 పేజీలు : 7

వరంగల్, జూలై 2: జిల్లాలో జూన్ నెలలో లోటు వర్షపాతం నమోదైంది. మేలో భారీ వర్షాలు కురవడంతో రైతులు ఏరువాకకు ముందే పంటల సాగు ప్రారంభించారు. కానీ జూన్‌లో చినుకు జాడ లేక అన్నదాతలు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూశారు. ప్రతి రోజూ మబ్బులు పట్టినా వర్షం కురవలేదు. దీంతో కొన్ని చోట్ల విత్తనాలు మొలవక కొందరు రైతులు రెండోసారి వేశారు. కాగా జూలై, ఆగస్టు నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిస్తేనే పాడి పంటలు బాగుంటాయని రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 2024 వానాకాలం సీజన్‌లో 4,13,974 ఎకరాల్లో, 2024-25 యాసంగి సీజన్‌లో 3,87,778 ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేశారు. ప్రస్తుతం 2025 వానాకాలం సీజన్‌లో 4,15,169 ఎకరాల్లో పంటలు సాగు అవుతాయని అధికారులు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా జూన్‌లో 11 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. జూన్‌లో 23 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జిల్లాలో సగటున సాధారణ వర్షపాతం 153.4 మి.మీ. కురవాల్సి ఉండగా 121.1 మి.మీ. మాత్రమే కురిసింది. మండలాల వారీగా పరిశీలిస్తే బీర్‌పూర్, ధర్మపురి, బుగ్గారం, మేడిపల్లి, మెట్‌పల్లి, కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి, గొల్లపల్లి, వెల్గటూరు, ఎండపల్లి మండలాల్లో లోటు వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి.

మిగతా 5లో...

# వరుణుడు కరుణించేనా..?



- జూన్‌లో 23శాతం లోటు వర్షపాతం
- చెరువులు, ప్రాజెక్టుల్లోకి చేరని వరదనీరు
- జూలై, ఆగస్టుపైనే రైతుల ఆశలు

# ఇందిరమ్మ ఇండ్ల పేర్లతో ఆకెరు వాగు ఇసుక దందారి

**పర్వతగిరి, జులై 02 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 400 చదరపు అడుగుల్లో నిర్మించుకునే ఒక్కో ఇంటికి 24 క్యూబిక్ మీటర్లు అంటే 8 ట్రాక్టర్ల ఇసుక వే బిల్ లేకుండా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బేస్‌మెంట్ లెవల్లో 2, రూప్ లెవల్లో 2, స్లాబ్ లెవల్లో 2, ఫినిషింగ్ లెవల్లో మరో 2 ట్రిప్పులు అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ఆకేరు వాగు నుండి రోల్లకల్ నారాయణపురం నుంచి ఇసుక పొద్దంతా యథేచ్ఛగా తరలిస్తున్నారు.

మిగతా 4లో...

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్.. ఇసుక రవాణా అక్రమార్కులు..
- ప్రభుత్వ ఆదాయానికి గండి.. అధికారుల జేబులు దండిగా నిండి..
- ఒక్కో ట్రాక్టర్ కు రెండు వేలు నెలవారీ మాములు...
- చూసి చూడనట్టు ప్రభుత్వ అధికారులు... వారికి కనుసన్నుల్లోనే అంత..
- గోపాలం చేతిలోనే నాలుగు మండలాల స్థాయి అధికారులు.. అందరికీ నెలవారి మాములు..
- అనుకున్నదానికంటే అధికంగా వసూళ్లు...
- లబ్ధిదారులకు తప్పని ఆర్థిక భారం...



# బీటీ రోడ్లతో ప్రజలకు తప్పనున్న ఇబ్బందులు

**50 కోట్ల వ్యయంతో నిర్మించిన మరియు నిర్మాణం కానున్న ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణం**

**చెన్నారావుపేట జూలై2 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం లో పళ్ళు రోడ్లుశంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం అమీనాబాద్ నుండి దీక్షకుంట వరకు వయా దుబ్బతండా వరకు 2 కోట్ల 10 లక్షల వ్యయంతో నిర్మించనున్నబీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.ఎల్లయ్యగూడెం నుండి బాపునగర్ వరకు 2 కోట్ల 60 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం. ఎల్లయ్యగూడెం %చీకీ%.02 కాలనీ నుండి అవుసలి తండా వరకు 2 కోట్ల 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.పాపయ్యపేట నుండి అయోధ్యనగర్ వరకు 4 కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు పునరుద్ధరణకు శంకుస్థాపన అమీనాబాద్ నుండి శంకరమ్మ తండా వరకు 90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణమునకు శంకుస్థాపన.గొల్లపల్లి నుండి ఈర్యా తండా వరకు 1 కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.ఈర్యా తండా %ఇ% రోడ్డు నుండి బాల్యానాయక్ తండా వరకు 1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చెన్నారావుపేట నుండి కేసముద్రం రోడ్డు(తిమ్మరాయినిపహాడ్ క్రాస్ రోడ్డు నుండి చంద్రుతండా వరకు) బీటీ రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవం నెక్కొండ నుండి సంగెం రోడ్డు



( చంద్రగొండ క్రాస్ నుండి గొల్లపల్లి వరకు) రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవం జల్లి నుండి లింగగిరి రోడ్డు రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవం.నెక్కొండ మండలం కేంద్రం %=దీ% బైపాస్ రోడ్డు నుండి సాయిరెడ్డిపల్లి( వయా పత్తిపాక) వరకు 4 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన సూరిపెల్లి నుండి చిన్నకొరుపోలు వరకు 2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజలను ఇబ్బందులు తప్పనున్నాయని , ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## డాక్టర్స్, చార్టెడ్ అకౌంటెంట్స్ ను సన్మానించిన రోటరీ క్లబ్ సభ్యులు

**వరంగల్ సిటీ, జూలై 02 (ప్రజాజ్యోతి):** డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్ డే ను పురస్కరించుకొని బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో డా. శరత్ మాక్స్ విజన్, ఐ స్పెషలిస్ట్ తో పాటు పలువురు డాక్టర్లను, చార్టెడ్ అకౌంటెంట్స్ ను ఘనంగా సన్మానించారు. డాక్టర్లు ప్రజల ప్రాణాలను కాపాడే దైవ స్వరూపులని అధ్యక్షుడు మదారి గణేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పొన్న హరినాథ్ అన్నారు. డాక్టర్స్ డే పురస్కరించుకుని నగరంలోని 17 మంది డాక్టర్లను, ఇద్దరు చార్టెడ్ అకౌంట్లను సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ కోశాధికారి బి కుమారస్వామి, రోటేరియన్స్




జూలూరు కృష్ణమూర్తి, కిరణ్ కుమార్ల తో కలిసి డాక్టర్ శరత్ మ్యాక్స్ విజన్ హాస్పిటల్, ఈ ఎన్ టి సర్జన్స్ డాక్టర్ రమేష్ కుమార్, డాక్టర్ ఏకనాదం ఈ ఎన్ టి, డాక్టర్ పి శ్రీనివాస్ బాలాజీ నర్సింగ్ హోమ్, డాక్టర్ శివ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వరలక్ష్మి ఎండి డిజిఒ, డాక్టర్ పొన్న దశరథం, చార్టెడ్ అకౌంటెంట్స్ భగవాన్ దాస్ మాంతాని, తోట శ్రవణ్ కుమార్, లను సన్మానించామని అధ్యక్షుడు గణేష్ కుమార్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్ళల్లో ఆనందం

**-కాంగ్రెస్ నాయకులు సంపత్ యాదవ్**

**బయ్యారం,,జూలై 2. ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యడంతో పేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని కాంగ్రెస్ నాయకులు వీరబోయిన సంపత్ యాదవ్,కవిత అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని గంగ బజర్ లో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లను సందర్శించిన సందర్భంగా సంపత్ యాదవ్, కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు లక్షల రూపాయల రుణమాఫీ,రూ.500 లకే గ్యాస్ సిలిండర్,ఉచిత కరెంటు,ఉచిత



ఆర్టీసీ బస్సు సౌకర్యం,సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ.10 లక్ష లు,సన్న వడ్లకు రూ.500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబా నికి అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అధైర్యపడొద్దు..అండగా ఉంటా..!

**-డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్**



**సంగెం,జూలై02(ప్రజాజ్యోతి):** ఎల్లవేళలా బీజేపీ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని ఎవరూ కూడా అధైర్యపడొద్దని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గ నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు.బుధవారం రోజున మండల కేంద్రానికి చెందిన బీజేపీ పార్టీ సంగెం 214 పోలింగ్ బూత్ అధ్యక్షులు స్వాగత్,కుంటపల్లి గ్రామానికి చెందిన సంతోషాన్న యువసేన వర్గం నాయకులు జున్న రమేష్ మృతి చెందిన విషయం తెలిసిందే కాగా..డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థికసాయం చేసి అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాసాని సోమరాజు,మండల పార్టీ అధ్యక్షులు దామెఱుప్పుల చంద్రమౌళి(సి.యం),బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్,గొర్ల కాపారుల సంఘం అధ్యక్షులు జక్కు చేరాలు యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్,పవన్ సాయి,నాయకులు,బెజంకి రాజు,,హనుమకొండ స్వామి,దాసరి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

**- అధికారుల నిర్లక్ష్యంతో అర్హులైన పేదలకు అన్యాయం**

**- టి.ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు యాసం రాజు**

**వెంకటాపురం,జూలై 02 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడంలో మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టి.ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు యాసం రాజు అన్నారు.బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సెంటర్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇళ్ళులేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరాలన్న సంకల్పంతో లబ్ధిదారుల ఎంపికను ప్రభుత్వ అధికారులతో సర్వే చేయించి అర్హులను ఎంపిక చేయటం జరిగిందని అన్నారు.పంచాయితీ సెక్రటరీలు చేసిన ఈ సర్వేలో ఎన్నో అవకతవకలు జరిగాయని,అందువల్లనే ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో దాబాలు కలిగినటువంటి వాళ్ల పేర్లు ఉన్నాయని తెలిపారు.వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీతో పాటు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లను బహిరంగంగా పిలిచి ఇవ్వకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు.ఈ నేపథ్యంలో కొందరు వ్యక్తులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మాకు ఎమ్మెల్యే,ఎంపీ తెలుసు వాళ్ల ద్వారా మీకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేటట్టు చేస్తామని మాయమాటలతో మభ్యపెట్టి,కాసులకు కక్కుర్తి పడి అందిన కాడికి గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఈమధ్య మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ కోటాలో 50 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్టు రావడం జరిగిందని,అందులో ఆర్థికంగా ఉన్నవారు,భవనాలు కలిగిన వారి పేర్లు ఉన్నాయని పేర్కొన్నారు.మండల అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని,ఇలా జరగడం వల్ల అర్హులైన నిజమైన పేదలకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు.దీనిపై జిల్లా అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇండ్లకు పేదవాళ్లను ఎంపిక చేయకుండా అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోని అర్హులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెన్నం ఇసాక్,కాంత,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేర్లతో ఆకెరు వాగు ఇసుక దందారి

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్.. ఇసుక రవాణా అక్రమార్కులు..
- ప్రభుత్వ ఆదాయానికి గండి.. అధికారుల జేబులు దండిగా నిండి..
- ఒక్కో ట్రాక్టర్ కు రెండు వేలు నెలవారీ మాములు...
- చూసి చూడనట్టు ప్రభుత్వ అధికారులు... వారికి కనుసన్నల్లోనే అంత..
- గోపాలం చేతిలోనే నాలుగు మండలాల స్థాయి అధికారులు.. అందరికీ నెలవారి మాములు..
- అనుకున్నదానికంటే అధికంగా వసూళ్లు... - లబ్ధిదారులకు తప్పని ఆర్థిక భారం...





**పర్వతగిరి, జులై 02 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 400 చదరపు అడుగుల్లో నిర్మించుకునే ఒక్కో ఇంటికి 24 క్యూబిక్ మీటర్లు అంటే 8 ట్రాక్టర్ల ఇసుక వే బిల్ లేకుండా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బేస్‌మెంట్ లెవల్లో 2, రూఫ్ లెవల్లో 2, స్లాబ్ లెవల్లో 2, ఫినిషింగ్ లెవల్లో మరో 2 ట్రిప్పులు అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ఆకేరు వాగు నుండి రోల్లకల్ నారాయణపురం నుంచి ఇసుక పొద్దంతా యథేచ్ఛగా తరలిస్తున్నారు. అధికారులు పట్టుకుని పరిశీలిస్తేనే అది అక్రమమా..? సక్రమమా..? అనేది వెలుగులోకి వస్తుంది. అందుకు అనుగుణంగా పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను పరిశీలించి అవసరమైన మేరకు కూపన్లు జారీ చేయాలి. లబ్ధిదారులకు ఇసుక అవసరం ఉన్నట్టు సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్లు కూడా అటెస్టేషన్ చేయాలి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేరు చెప్పి పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కులను అన్నిచోట్ల అడ్డగించే పరిస్థితి లేదని స్వయంగా అధికారులే ఒప్పుకుంటున్నారు. మండల అధికారులు ఆకేరు వాగులో ఇసుక రవాణాపై రెవెన్యూ, మైనింగ్ సిబ్బందిని నియమించాల్సి ఉండగా పట్టింపులేని విధంగా ప్రవర్తించడం విడ్డూరం అని స్థానికులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అంటున్నారు. మూడు నుండి నాలుగు కిలోమీటర్ల దూరం లేని గ్రామాలకు కూడా ఐదు వేల నుండి 5500 వరకు అమ్మడం గమనార్హం. ఇటీవల అదే రోల్లకల్ గ్రామంలో దేవస్థాన నిర్మాణానికి ఒక ట్రిప్పు పోయమంటే కూడా పోయలేని స్థితిలో ఉన్నట్లు గ్రామస్తులు లను ధిక్కరించి గ్రామం మీదుగా రోజు వందల కొద్ది ట్రిప్పులు వెళ్తున్నాయని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. రోల్లకల్, నారాయణపురం ఇసుక రీచులకు సంబంధించి వందల ట్రాక్టర్లు నడుస్తుండగా వాటిపై ఓ సిండికేట్ని సృష్టించి ఒక్కో టాక్టర్ వద్ద నుండి 2000 రూపాయలు వసూలు చేసి పర్వతగిరి, సగెం, రాయపర్తి, నెక్కొండ మండల అధికారులకు ఇస్తున్నామని జెసిబి టాక్టర్ల యజమానులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇదే సిండికేట్కు చెందిన వ్యక్తి గతంలో రాయపర్తి మండలంలోని కొత్తూరు వీఆర్ఏ పై ఇసుక అక్రమంగా వాగులోకి రాగ అతనిపై దాడి చేసి ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయించారు. మండలంలోని అధికార పార్టీ నాయకులు జిల్లా అనుసంధాన నాయకులు నియోజకవర్గ అధికార నేతలు పేర్లు చెప్పుకుంటు ఇసుక దందా మూడు పూవులు ఆరుకాయలుగా నడుస్తుంది. ఈ విషయంలో అధికారులు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని అక్రమ ఇసుక దందాను అరికట్టడమే కాకుండా లబ్ధిదారులకు కిలో మీటరుకు కొంత చొప్పున రవాణా చార్జీలు నిర్ణయిస్తే లబ్ధిదారులకు కొంత ప్రయోజనం ఉంటుందని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వందల ట్రిప్పుల ఇసుక అక్రమ డంపింగ్:** పర్వతగిరి మండలంలోని రోల్లకల్ గ్రామపంచాయతీ వెనుకాల అదే గ్రామానికి చెందిన వ్యక్తి దాదాపు రెండు వందల ట్రిప్పుల ఇసుక అక్రమంగా డంపింగ్ చేశారని అధిక ధరకు అమ్మాలని చూస్తున్నారని దానిని వెంటనే సిజ్ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి నామమాత్రపు రుసుముతో ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

**అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు - ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు:** మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం ఇటీవలే అందింది. ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి అధిక ధరలకు ఇసుక అమ్మితే కేసులు నమోదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారికి సూచించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పారదర్శకంగా నడుస్తుంది. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎలాంటి ఒక్క తప్పు జరిగిన గాని సహించేది ఉండదని హెచ్చరించారు.

**ఇసుక అక్రమ నిలువలపై చర్యలు తీసుకుంటాం - తహసిల్దార్ వెంకటస్వామి:** అక్రమ ఇసుక నిలువలు చేస్తే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటాం నాది కాదు నిలువలను గుర్తించి వాటిని సీజ్ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సరఫరా చేస్తాము



# వివాహిత ఆత్మహత్య కేసులో ఆరుగురి రిమాండ్

**మహాముత్తారం,జూలై 2. ప్రజాజ్యోతి:** వ్యక్తి మృతికి కారణమైన వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన వివాహిత వావిళ్ళ గుజరిత అలియాస్ లత గత నెల 30న భర్త,అత్తింటి వారి వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.

ఆమె ఆత్మహత్యకు కారణమైన ఆరుగురిని బుధవారం అరెస్టు చేసినట్లు మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. మృతురాలి భర్త ఎడ్ల శివ అలియాస్ శివాజీ, అతని కుటుంబ సభ్యులు చిరంజీవి శ్రీలత కాగిత వసంత దశరథం నక్క దేవేందర్ లను బుధవారం భూపాలపల్లి కోర్టులో హాజరు పరిచారు.

న్యాయమూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించగా కరీంనగర్ కేంద్ర కారాగారానికి తరలించారు.

## ఎల్కతుర్తి కూడలి వద్ద సిగ్నల్ పాయింటును ఏర్పాటు చేయాలి

**ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు.**



**ఎల్కతుర్తి జులై 2 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం ధర్మసమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు మాట్లాడుతూ. సిద్దిపేట కరీంనగర్ వరంగల్ జిల్లాలకు ముఖ ద్వారంగా జంక్షన్ అయిన ఎల్కతుర్తి కూడలి వద్ద వాహనాలు సరైన మార్గంలో వెళ్లేందుకు సిగ్నల్ పాయింట్ ను దారి సూచికలను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు ఈ సందర్భంగా కోరారు.

## నత్తనడకన కొనసాగుతున్న సుందరికరణ డ్రైన్ నిర్మాణ పనులు




**ఎల్కతుర్తి జులై 2 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో కూడా ఆధ్వర్యంలో సుందరికరణ పనులు బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ కూడలిలో రోడ్ల పనులు పూర్తి కావచ్చాయి. డ్రైన్ నిర్మాణ పనులు మాత్రం నత్త నడకనకొన సాగుతున్నాయి. డ్రైన్ నిర్మాణంలో ఇష్టం వచ్చినట్టు వంకలు వంకలుగా డ్రైన్ నిర్మాణము చేస్తున్నారు. అధికారుల పరివేక్షణ కరువైంది, డ్రైన్ నిర్మాణం కొరకు మట్టి తీయడం తొ షాపులకు సమానుకోసం వచ్చే ప్రజలకు ఇంటి,షాపుల యజమానులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలుపుతూ తొందరగా డ్రైన్ నిర్మాణాలను పూర్తి చేయాలని కోరుకుంటున్నారు.

## .ప్రవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టేది ఎవరు

**అధికారుల... ప్రజాప్రతినిధుల.....**

**తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి ,జూలై 02 ( ప్రజా జ్యోతి):** ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు ఎక్కువ ధరలకు అమ్ముతు ఇష్టానుసారంగా జరుగుతుంది. ప్రభుత్వం పాఠశాలల పైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అంతే కాకుండా అధికారులు డిఇఓ, ఎంఈఓ పాఠశాలలను తనిఖీ చేయకుండా చూసి చూడనట్లు ఉండడం చాలా బాధాకరం ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీలకు 25% పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు సీట్లు ఇవ్వాలని ప్రభుత్వం జీవో చేయడం జరిగింది కానీ ప్రభుత్వ పాఠశాలల యజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల 25% సీట్లను ఇవ్వడం లేదు. దీనిపైన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడానికి కారణం ఏంటి ఇప్పటికైనా అధికారులు ప్రైవేటు పాఠశాలల యజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ప్రభుత్వం పట్టించుకోక పోవడం ఎంతవరకు సమంజసం అని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ,ఎస్టీ, బీసీ సామాన్య ప్రజలు ఆర్థికంగా, శారీరకంగా ,మానసికంగా అనేక ఇబ్బందులకు గురి ఆవుతూ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించడం జరుగుతుంది కానీ యజమాన్యం ప్రభుత్వ అధికారుల అండదండలతో విపరీతమైన ఫీజులు పెంచడం జరుగుతుంది. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల యజమాన్యంపై తగు చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు అనుకూలంగా యజమాన్యం ఉండాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## హరితహారం లో భాగంగా మొక్కలు నాటిన దేవాలయ సిబ్బంది



**భీమదేవరపల్లి ,జూలై 2 ( ప్రజా జ్యోతి)....0**
హరితహారం లో భాగంగా తెలంగాణలో పరిస్థితి చెందిన మండలంలోని కొత్త కొండ వీరభద్ర స్వామి దేవాలయం లో మొక్కలు నాటిన దేవాలయ కార్యనిర్వాణాధికారి పి కిషన్ రావు, సిబ్బంది.దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ మండలం భీమదేవరపల్లి, జిల్లా హనుమకొండ నందు దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఉత్తర్వుల ప్రకారం బుధవారం హరితహారం లో భాగంగా 5 రకాల మొక్కలు నాటడం జరిగినది. జామ, నేరేడు ,వేప ,తంగేడు, కానుగా మొక్కలు నాటడం జరిగినది. హరితహారం లో భాగంగా దేవాలయ పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి పి .కిషన్ రావు తెలిపారు .

## మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి జూలై 02/ ప్రజా జ్యోతి :**
తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని వారి నివాసంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం తీసుకునే నిర్ణయాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని రాజకీయ,సాంఘిక సేవలలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ శక్తివంచన లేకుండా పనిచేస్తుందని తెలిపారు.
పార్టీ బలోపేతం చేసేందుకు నాయకత్వంలో ఐక్యత అవసరమని, అందులో మీ పాత్ర ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు

**పాలకుర్తి జూలై02/ ప్రజా జ్యోతి /**
తోటి మిత్రునికి అండగా నిలిచి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చిన్ననాటి స్నేహితులు మండల కేంద్రానికి చెందిన బ్యాండ్ కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు ఎండి. అబ్బాస్అలీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుమారుడు ఎండి, మాశూక్ చిన్ననాటి స్నేహితులు (క్లాస్మేట్స్) బాధిత కుటుంబానికి బుధవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందచేశారు. మా చిన్ననాటి స్నేహితుడు మాశూక్ తండ్రి అబ్బాస్ఆలీ మృతి చెందడం తో వారి కుటుంబానికి అండగా ఉంటామని సలేంద్ర సోమన్న, పొన్నాల శోభన్ బాబు, ముత్తోజు రాజు, ఇండ్ల సునిత, బెల్లి యుగేందర్, కమ్మగాని మధు, కమ్మగాని కుమార్, చిట్యాల మధు, ఆవిరేనేని పోతనరావు, వీరమనేని గోపి రావు, రామగిరి నాగరాజు,లు భరోసా కల్పించిన స్నేహితులు.



## ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి, ద్వారా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్**



**కోనరావుపేట:జూలై.2(ప్రజా జ్యోతి):**
ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు కోనరావుపేట మండల పరిధిలోని గ్రామాలలో 64 కళ్యాణ లక్ష్మి%ఽ%షాదీ ముబారక్ ,17 లక్షల 46 వేల విలువ గల 50 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లబ్దిదారులకు ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 నెలల క్రితం పేద ప్రజలకు అండగా ఉండే ప్రజా ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని తెలిపారు.కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చరని పేర్కొన్నారు.గతంలో ఏటా 6 వేల కొట్లు కడితే నేడూ ప్రతీ నెలా 6 వెలు కొట్ల అప్పులకు చెల్లిస్తునట్లు చెప్పారు.గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని యధావిధిగా కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నాం అని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మూడు రోజుల నుండీ మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తద్వారా ఇప్పటి వరకూ సుమారు 1 కోటి 50 లక్షల ప్రయాణాలు చేస్తే సుమారు 6 వేల కొట్లు ఆర్టీసీ కి చెల్లింమని తెలిపారు.రాష్ట్రంలో 500 రూపాయలకే ఉచిత సిలిండర్,2 లక్షల రుణమాఫీ, రైతూ భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్ల చెల్లింద%శీ% జరిగిందన్నారు. పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని కొనరావుపేట మండల పరిధిలో సుమారు 3000 వేల వరకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లుపేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

## పోస్టల్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి



**పర్వతగిరి, జులై 02 (ప్రజాజ్యోతి):**
గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పోస్ట్ ఆఫీస్ ద్వారా అందజేస్తున్న పథకాలను వినియోగించుకోవాలని వరంగల్ పోస్టల్ నార్త్ ఇన్స్పెక్టర్ ఎల్. సైదానాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని కల్లెడ సంపూర్ణ బీమా గ్రామంగా ఎంపిక చేయడం ద్వారా జీవిత బీమా గ్రామీణ ప్రాంత ప్రజలకు అందాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పోస్టల్ డిపార్మెంట్ ద్వార ప్రవేశపెట్టిన పథకాలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ద్వారా అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన, బేటి బచావో భేటి పడావో, పొదుపు స్కీంలు, పి ఎం జె జె వై ఇన్సూరెన్స్ లాంటి పథకాల్లో ప్రజలు చేరే విధంగా బ్రాంచ్ పోస్టు మాస్టర్లు కృషి చేయాలని ప్రజలు కూడా వాటి లాభాలను తెలుసుకొని పెద్ద మొత్తంలో చేరాలని స్కీములు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఒ నాగరాజు, పోస్టల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గోవర్ధన్, బ్రాంచ్ పోస్టుమాస్టర్లు బాల్యే రాజు, బాల్యే స్వప్న, కారింగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరుణుడు కరుణించేనా..?



**జగిత్యాల, జూలై 2 :** జిల్లాలో జూన్ నెలలో లోటు వర్షపాతం నమోదైంది. మేలో భారీ వర్షాలు కురవడంతో రైతులు ఏరువాకకు ముందే పంటల సాగు ప్రారంభించారు. కానీ జూన్లో చినుకు జాడ లేక అన్నదాతలు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూశారు. ప్రతి రోజూ మబ్బులు పట్టినా వర్షం కురవలేదు. దీంతో కొన్ని చోట్ల విత్తనాలు మొలవక కొందరు రైతులు రెండోసారి వేశారు. కాగా జూలై, ఆగస్టు నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిస్తేనే పాడి పంటలు బాగుంటాయని రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా జూన్లో 11 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. జూన్లో 23 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జిల్లాలో సగటున సాధారణ వర్షపాతం 153.4 మి.మీ. కురవాల్సి ఉండగా 121.1 మి.మీ. మాత్రమే కురిసింది. మండలాల వారీగా పరిశీలిస్తే బీర్పూర్, ధర్మపురి, బుగ్గారం, మేడిపల్లి, మెట్పల్లి, కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి, గొల్లపల్లి, వెల్గటూరు, ఎండపల్లి మండలాల్లో లోటు వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. దీంతో ఈ ప్రాంతాల్లో పంటలు సాగు చేసిన రైతులు విలవిలలాడుతున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 40 శాతానికి పైగా సాగు మొదలైంది. ఇందులో అధికంగా వరి సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. వానలు కురవాలని వరుణ దేవుడికి రైతులు పూజలు చేస్తున్నారు. మొదట్లో వర్షాలు బాగా కురవడంతో సాగు బాగా జరిగిందని, ప్రస్తుతం వర్షాలు కురిస్తే ఇంకా పెరిగే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ పేర్కొన్నారు. జిల్లాలో జూన్లో 5న 1.8 మి.మీ., 9వ తేదీన సగటున 30.5 మి.మీ., 10వ తేదీన 3.1 మి.మీ., 11వ తేదీన 8 మి.మీ., 12వ తేదీన 12.8 మి.మీ., 13వ తేదీన 11.7 మి.మీ., 14వ తేదీన 1 మి.మీ., 15వ తేదీన 0.5 మి.మీ., 17వ తేదీన 2.7 మి.మీ., 20వ తేదీన 2.1 మి.మీ., 21వ తేదీన 0.9 మి.మీ., 22వ తేదీన 0.4 మి.మీ., 23వ తేదీన 2.4 మి.మీ., 25వ తేదీన 8.2 మి.మీ., 26వ తేదీన 22.4 మి.మీ., 27వ తేదీన 5.8 మి.మీ., 30వ తేదీన 6.2 మి.మీ.ల వర్షం కురిసినట్లు రికార్డులో నమోదైంది. అదేవిధంగా జిల్లాలో మే మాసంలో 20.4 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా 180.2 మి.మీ.ల వర్షం కురిసింది.